ఎన్నికల స్టంట్‌లో భాగమే

# ఆర్టీసి విలీనం..

- ఆర్టీసి సిబ్బంది రెండు నెలలు సమ్మె చేస్తే సీఎం కేసీఆర్ పట్టించుకోలే..
- సీఎం కేసీఆర్ ఉన్న ఫలంగా ఆర్టీసి నీ ప్రభుత్వంలో విలీనం చేయడంలో అంతరార్థం ఏమిటి?
- టీపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం

3

keratam.in

కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)

www.digital.keratam.in

శనివారం, 05 ఆగష్టు 2023







# వెల్లువెత్తిన హర్షాతిరేకాలు..

- తెలంగాణ జర్నలిస్ట్ భవన్‌కు స్థలాన్ని కేటాయింపు
- టియూడబ్లూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో కేసిఆర్, కేటిఆర్, అల్లం నారాయణ చిత్రపటాలకు పాలభిషేకం
- జర్నలిస్టుల సంక్షేమానికి టియూడబ్లూజే (టీజేఎఫ్) కృషి
- జర్నలిస్టులకు భవిష్యత్తులో మరిన్నీ సంక్షేమ పథకాలు
- రాష్ట్ర రాజధాని కేంద్రంలో 2000 గజాల స్థలం కేటాయింపు హర్షణీయం
- రెండు దశాబ్దాలకు పైగా వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ అకాడమి చైర్మన్ కృషి
- టియూడబ్లూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, మహ్మద్ షఫీ

**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర రాజధాని కేంద్రంలోని ఉప్పల్ బగాయత్‌లో జర్నలిస్టుల కోసం తెలంగాణ జర్నలిస్ట్ భవన్ నిర్మాణానికి



2000 గజాల స్థలాన్ని కేటాయించడంపై టియూడబ్లూజే (టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వెల్లువిరిశాయి. టియూడబ్లూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో కేసిఆర్, కేటిఆర్, అల్లం నారాయణ చిత్రపటాలకు పాలభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ పరిధిలోని బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద టియూడబ్లూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మహమ్మద్ అధ్యకతన తెలంగాణ జర్నలిస్ట్ భవన్‌కు స్థలాన్ని కేటాయించడంపై కేసిఆర్, కేటిఆర్, అల్లం నారాయణ చిత్రపటాలకు పాలభిషేకం కార్యక్రమం నిర్వహించారు. రెండు దశాబ్దాలకు పైగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ కృషితో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ జర్నలిస్ట్ భవన్‌కు స్థలాన్ని కేటాయించడంపై టియూడబ్లూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం టియూడబ్లూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, మహ్మద్ షఫీ మాట్లాడుతూ జర్నలిస్ట్‌ల సంక్షేమం కోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ చేస్తున్న కృషిని కొనియాడారు. రాష్ట్ర రాజధాని కేంద్రంలోని ఉప్పల్ బగాయత్‌లో జర్నలిస్టుల కోసం తెలంగాణ జర్నలిస్ట్ భవన్ నిర్మాణానికి 2000 గజాల స్థలాన్ని కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. టియూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులకు భవిష్యత్తులో మరిన్నీ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చంద్ర నరసింహారావు, టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవి, సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ, అచ్చి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కెరటం శ్యామ్, జిల్లా నాయకులు కనుకు రమేష్, చెంగపొంగు సైదులు, అఫ్జల్ పఠాన్, శివ, రాజ్ కుమార్, నవీన్, భాస్కరాచారి, సురేష్, నాగరాజు, మురళి, చిరంజీవి, కనకారావు, చదలవాడ సూరి, కిరణ్, వినోద్, రమేష్, ఆదాబ్ శ్రీను, దశరథ్ ,కలవ రాజా, మిలాప్ శ్రీను, రహీం తదితరులు పాల్గొన్నారు.



## యానంబైలు బ్రిడ్జి నిర్మాణం

# త్వరితగతిన పూర్తిచేయాలి

- నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టు లో పెట్టాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**
పాల్వంచ మండల పరిధిలోని రాజాపురం యానంబైలు గ్రామాల మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి పాత బ్రిడ్జి పై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కిందట సుమారు తొమ్మిది కోట్ల వ్యయంతో యానంబైలు బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రెండు సంత్సరాలు గడుస్తున్నా సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం,కాసులకు కక్కుర్తపడి పడ్డ అధికారుల పర్యవేక్షణ లోపంతో నేటికీ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాలేదని ఆరోపించారు.ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి గుండా నీరు ప్రవహించడంతో చుట్టుపక్కల ఉన్న నలభై గ్రామాల ప్రజలు పాండురంగ పురం మీదుగా ప్రయాణాలు కొనసాగించడానికి నానా ఇబ్బందులు పడ్డారని,రహదారి పూర్తిగా స్తంభించి పోవడం వల్ల ప్రజలకు ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తిన,పాముకాటుకు గురైతే ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో కోట్ల రూపాయల పనులు ప్రారంభించడం కమిషన్లు దండు కోవడం,తర్వాత పనుల కోసం పట్టించుకోకపోవడం పరిపాటిగా మారిందని ఎద్దేవా చేశారు.జిల్లా అధికారులు తక్షణమే స్పందించి నత్తనడకన పనులు చేస్తున్న కాంట్రాక్టను బ్లాక్ లిస్టులో పెట్టి,త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి,దేశెట్టి రాజు,రావుల వీరస్వామి,పాకనాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా న్యాయవాదిపై దాడి

# హేయమైన చర్య

**కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్**



**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**
హైదరాబాద్ నార్సింగికి చెందిన, రాజేంద్రనగర్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవాది మౌనిక పై, నిన్న గురువారం ఆస్తి తగాదాల నేపద్యంలో, ఆమె సోదరి దాడి చేసి గాయ పర్చటాన్ని కొత్త గూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్ తీవ్రంగా ఖండిం చారు. కుటుంబ సభ్యుల మధ్య ఆస్తులకు సం బందించిన సివిల్ తగాదాలు, కోర్టుల ద్వారా చట్ట బద్దంగా పరిష్కారం చేసుకోవాలే తప్ప, భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన విషయం అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**నేటి నుంచి న్యాయవాదులకు రెండు రోజుల శిక్షణా కార్యశాల**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని న్యాయవాదులకు శనివారం, ఆదివారం రెండు రోజుల శిక్షణా కార్యశాల కొత్తగూడెంలోని ఐ.ఎం.ఏ. హాలులో నిర్వహించనున్నట్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్ తెలిపారు. ఈ కార్యశాలను జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. హిందూ వారసత్వ చట్టం, సివిల్ ప్రొసీజర్ కోడ్, వేలిముద్రలు- క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ ఫోరెన్సిక్ సాధనం, ఆస్తి బదిలీ చట్టం, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, దావాలపై న్యాయస్థానం లేవనెత్తే అభ్యంతరాలు, మోటారు వాహన చట్టం, నేర పరిశోధన - ట్రయల్ పై ప్రాక్టికల్ సెషన్ తదితతర అంశాలను ఈ కార్యశాలలో ఐ.ఎల్.పి.ఏ. కి చెందిన ఫ్యాకల్టీ బోధిస్తారని మక్కడ్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని న్యాయవాదులు సద్వినియోగం చేసుకొని తమ వృత్తి మెలకువలు మెరుగు పర్చుకోవాలని ఆయన కోరారు.

# నామ ముత్తయ్య ట్రస్ట్ ఔదార్యం

## ఎంపీ నామ ఆదేశాలతో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ



**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**
బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావు పేట నియోజకవర్గం పరిధిలోని చంద్రుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు, పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ మాచినేని రవి చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు రసూల్, టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ వెంకటనారాయణ, జిల్లా నాయకులు మేడ మోహన్ రావు ,భూపతి రమేష్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గాదె లింగయ్య, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, మండల ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరావు భూపతి శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్, నాయకులు గుగులోతు రమేష్, పోశం హనుమంతరావు, మల్లెం వెంకటేశ్వర్లు, జానకి రాములు, నరుకుల్ల శరత్, కిక్కర్ల వెంకన్న, దాసరి వెంకటేష్, కళ్యాణపు శంకర్, సయ్యద్ గఫార్మియా, ఆటో యూనియన్ అధ్యక్షులు జహీర్, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ స్కూల్స్ పిల్లలకు బుక్స్, పెన్స్ వితరణ

**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**
పీవీకే 5 మైన్ ఎంప్లాయిస్ సోషల్ సెక్యూరిటీ ఫండ్ ద్వారా రుద్రంపూర్ చుట్ట పక్కల గల గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ బుక్స్,పెన్సిల్స్, పెన్స్, పలకలు, ప్లేట్స్ ను పీవీకే 5గని అధికారులు, అన్ని యూనియన్ ల నాయకులు వెళ్లి పిల్లలకు పంపిణి చేయడం జరిగినది. లక్ష్మీపురం తండా స్కూల్, 3ఇంక్లైన్ లోని గవర్నమెంట్ ప్రైమరి స్కూల్, అంగన్వాడీ స్కూల్కు స్టడీ మెటీరియల్స్ను అండర్ గ్రౌండ్ ఏజెంట్ రవీందర్, పీవీకే 5 మైన్ మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, అన్ని యూనియన్ నాయకుల చేతులమీదుగా పంపిణి చేయడం జరిగినది. అదేవిదంగా కొత్తగూడెం గాజులరాజం బస్తి లోని నిరుపేద మహిళ కుటుంబానికి జీవనోపాదికి ఆర్థిక చేయూత అందివ్వడం జరిగినది. ఆ పేద కుటుంబం హొటల్ నడుపుకొని జీవనం సాగించడానికి ఆర్థిక సహాయంతోపాటు హొటల్ కు అవసరమైన వంట సామాగ్రిని కొనివ్వడం జరిగినది. ఆ హొటల్ను టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఏజెంట్ రవీందర్, మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, ఏ ఐటీయూసి హుమాయూన్, సిఐటీయూ విజయగిరి శ్రీనివాస్, ఐఎన్టీయూసి ఋషి, హెచ్ఎంఎస్ ఆసిఫ్, ఉపాధ్యాయులు గౌతమ్, వార్డ్ నంబర్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల స్టంట్‌లో భాగమే ఆర్టిసి విలీనం..

## ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలు

- ఆర్టీసి సిబ్బంది రెండు నెలలు సమ్మె చేస్తే సీఎం కేసీఆర్ పట్టించుకోలే..
- సీఎం కేసీఆర్ ఉన్న ఫలంగా ఆర్టీసి నీ ప్రభుత్వంలో విలీనం చేయడంలో అంతరార్థం ఏమిటి?
- టీపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం



**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**
ఎన్నికల స్టంట్‌లో భాగమే ఆర్టిసి విలీనం చేసిందని, ఆర్టీసి సిబ్బంది రెండు నెలలు సమ్మె చేస్తే సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని, ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలు ఆడుతోందని, సీఎం కేసీఆర్ ఉన్న ఫలంగా ఆర్టీసి నీ ప్రభుత్వంలో విలీనం చేయ డంలో అంతరార్థం ఏమిటి? అని టీపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ప్రశ్నించారు. కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తీలో గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఉన్నట్టుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసి నీ ప్రభుత్వంలో విలీనం చేస్తూ అనడం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆడుతున్న డ్రామాలు అని, ఆర్టీసి వారు రెండు నెలలు సమ్మె చేస్తే పట్టించుకోని సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు మాయమాటలు చెప్పి విలీనం చేస్తున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎప్పుడో ఆర్టీసి నీ ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎప్పటినుండో చెప్పుకుంటూ వస్తూనే ఉందన్నారు. ఈ రకంగా చూసుకుంటే నైతికంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని తెలిపారు.

అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్మికుల కర్షకుల పక్షాన పోరాటం చేసే పార్టీ అని, ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిధులు లేవని, ఎడు లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, అందుకు హడవుడి చేసి కలుపుకుం టోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుకు రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తామని మ్యాన్ ఫెస్ట్‌లో ఉంటుందని వరంగల్ సభలో రాహుల్ గాంధీ తెలిపారని పేర్కొన్నారు. దానికి కేసీఆర్ తాము రైతు రుణమాఫీ చేస్తామని పనికిమాలిన హామీలు ఇస్తున్నాడని, తొమ్మిదిన్నర సంత్సరకాలంగా లేనిది ఉన్నట్టుండి ఎన్నికల సమయం చూసుకుని చెప్తున్నాడని, దీనిలో కూడా నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదన్నారు. ఎడు లక్షల కోట్ల అప్పు పెట్టుకొని కొకపేట భూములు అమ్మడం మద్యం పాలసీల సమయం కాక ముందే ముందే వాటిని తేర పైకి తేవడం ఎన్నికల స్టంట్‌గా భావించవచ్చని, పోడు భూముల పట్టాలు కొంత మందికి ఇస్తే కొంత మందికి ఇవ్వలేదని, ఇది కూడా బోగస్ అని, ఎన్నీ ప్రయత్నాలు చేసినా ఎన్ని మాయా మాటలు చెప్పినా కేసీఆర్ కాంగ్రెస్ గెలుపు అపడం నీ తరం కాదు నీవు నీ దుకాణం మూసుకొని ఇంటికి వెళ్ళడం తథ్యం అని టీపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చారి తదితరులు పాల్గొన్నారు.






# రాహుల్ అనర్హతపై సుప్రీం కోర్ట్ స్టే

## హర్షం వ్యక్తం చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**
కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీపై రెండేళ్ల పాటు విధించిన సూరత్ కోర్టుశిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించడం పట్ల టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హర్షం వ్యక్తం చేశారు. పేదల పక్షాన నిలిచి అనేక పోరాటాలు చేస్తున్న రాహుల్ గాంధీకి దిగువ కోర్టు శిక్ష విధించిన తర్వాత వెంటనే బీజేపీ ప్రభుత్వం ఆయనపై అనర్హతా వేటు వేసి ఇల్లు ఖాళీ చేయించారని, కానీ దేశ ప్రజలు రాహుల్ గాంధీని తమ గుండెల్లో పెట్టుకున్నారన్నారు. కాగా తనపై విధించిన శిక్షపై గుజరాత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే అక్కడా ఆయనకు ఊరట లభించక పోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు స్టే విధించిందన్నారు. దింతో ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని తిరిగి పొందుతున్నారని, లోక్ సభలో ప్రజాసమస్యలపై మళ్ళీ రాహుల్ గాంధీ గళం విప్పి కేంద్ర ప్రభుత్వ లోపాలను ఎండగట్టడం ఖాయమని నాగా సీతారాములు అన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, చిమట నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నాయకులు కిలారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# జీకేఓసిని సందర్శించిన జీఎం (క్వాలిటీ) కేజీఎం రీజియన్

**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**
జీఎం (క్వాలిటీ) కేజీఎం రీజియన్ ఆర్.నారాయణరావు కొత్తగూడెం ఏరియా లోని జీకేఓసిని శుక్రవారం సందర్శించారు. ముందుగా జీకే ఓసి వ్యూ పాయింట్ నుండి జీకే ఓసి బొగ్గు ఉత్పత్తిని రవాణాను చూడటం జరిగింది. జీకే ఓసి మేనేజర్ వి.శ్రీనివాస్‌ను బొగ్గు ఉత్పత్తి నాణ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు. జీకేఓసి ఎక్సటెన్షన్ వికేఓసి ప్రారంభించడానికి కావాల్సిన ఆవశ్యకతను దాని పురోగతి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జీఎం (క్వాలిటీ) కేజీఎం రీజియన్ ఆర్. నారాయణ రావు వారితో పాటు జీకే ఓసి మేనేజర్ వి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లి పూజలో పాల్గొన్న నాగా సీతారాములు

**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**
కొత్తగూడెం నియోజకవర్గం,పాల్వంచ మండలం,జగన్నాధపురంలో కొలువై ఉన్న పెద్దమ్మ తల్లి పూజలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు బి వీరబాబు, చిమట నాగేశ్వరావు, భీమ్లా నాయక్, యువజన కాంగ్రెస్ అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షులు చెన్నారావు, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం.ఉదయ్ కుమార్, సాగర్, మార్తి వెంకటనారాయణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే

# చట్టపరమైన చర్యలు

- నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారకులు కావోద్దు
- సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్
- కొత్తగూడెం,భద్రాచలం పట్టణ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బందితో సమీక్ష



**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**

ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారకులు కావోద్దని, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ అన్నారు. జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ కొత్తగూడెం, భద్రాచలం పట్టణ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బందితో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫెరెన్సు హాలు నందు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారు ఎవరైనా సరే ఉపేక్షించకూడదని ఆదేశించారు. వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై



నిరంతరం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని, కొంతమంది విగత జీవులుగా మారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలియజేసారు. జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద సూచిక గుర్తులను ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిత్యం వాహన తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఎక్కువసార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ పట్టుబడిన వారి లైసెన్సు లను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగ రాజు, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.




## చేతన ఫౌండేషన్ సేవలు

# ఎంతో అభినందనీయం

**గిరిజన విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు అందజేసిన ట్రాఫిక్ ఎస్ఐ కే.నరేష్**




**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**

సమాజ హితం కోరుతూ చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కె నరేష్ అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని రేగళ్ల పంచాయతీలో ఉన్న ఉయ్యాల బాడవ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద గిరిజన విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పుస్తకాలు తదితరవి అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని చేతన ఫౌండేషన్ ద్వారా ఉచితంగా బ్యాగులు పుస్తకాలు అందజేయడం ఎంతో గర్వకారణం అన్నారు. సమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఆపద కాలంలో మేమున్నామంటూ భరోసానిస్తున్న చేతన్ ఫౌండేషన్ సభ్యులకు అభినందనీయమని అన్నారు. సమాజ శ్రేయస్సు కోరుతూ గ్రామంలో ఉన్న రూప్లఆధ్వర్యంలో చేతన్ ఫౌండేషన్ సభ్యులు గిరిజన గ్రామాలకు వచ్చి విద్యార్థులకు సంపూర్ణ సహాయ సహకారాలు అందజేయడం ఎంతో గర్వకారణం అన్నారు. రానున్న రోజుల్లో చేతన్ ఫౌండేషన్ మరింతగా ఎదిగి అనేక సంక్షేమ కార్యక్రమాలను సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సంతులాల్ ,చంద్రకాని నవీన్, షేక్ రషీద్ రూప్లా నాయక్, పాఠశాల ఉపాధ్యాయురాలు రాణి, అంగన్వాడీ టీచర్ సుమతి, గ్రామస్తులు కుంజా రాంబాబు, మోహన్, వంశీ, సన్నీ, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావం గల అధికారి జిఎం శాలెం రాజు

- కృషి దీక్ష దక్షతలు సేవా తత్పరతకు మారుపేరు..
- భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్
- జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వారి చాంబర్లో కలిసి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కారం




**శామ్, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**

అంకితభావం గల అధికారి జిఎం శాలెం రాజు అని, కృషి దీక్ష దక్షతలు సేవా తత్పరతకు మారుపేరుగా నిలుస్తున్నారని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తెలిపారు. కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ఉన్నత




పాఠశాలలో క్లాస్మేట్గా బాల్యమిత్రుడిగా తనకెంతో సన్నిహితుడైన జీఎం ఎం.శాలెం రాజు అంకితభావం కృషి దీక్ష దక్షితలతో కఠోర పరిశ్రమతో కష్టపడి చదివి సింగరేణి సంస్థలో అంచలంచలుగా ఎదిగి జనరల్ మేనేజర్గా అత్యున్నత స్థానాన్ని అధిరోహించడం తన లాంటి పాఠశాల స్నేహితులకు, కొత్తగూడెం పట్టణానికి, మన జిల్లాకే గర్వకారణమని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కవి, రచయిత, గాయకులు, సమాజ సేవకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. నూతనంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్గా పదవి బాధ్యతలు స్వీకరించిన బాల్య మిత్రులు ఎం.శాలెం రాజును ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో రుద్రంపూర్లో గల జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వారి చాంబర్లో కలిసి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి అభినందించారు శుభ సూచకంగా స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా



ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ బ్రదర్ శాలెం రాజు భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని సింగరేణి సంస్థ అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని అభాగ్యులకు అన్నార్తులకు పేద వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ వారు చేయూతను అందించాలని ఆ శక్తి సామర్థ్యాలను ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం శాలెం రాజు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, మాజీ సింగరేణి జనరల్ మేనేజర్, ప్రముఖ అంబేద్కర్ వాది అందెల ఆనందరావు ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి, సింగరేణి ఏరియా లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, కార్మిక నాయకులు, టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, మరొక బాల్యమిత్రులు క్లాస్మేట్ జికె ఓసి సూపరిండెంట్ ఇంజనీర్ మధుకర్, పిఏ టు జిఎం శ్రీ మూర్తి తదితరులు పాల్గొన్నారు.